www.vaarthavedhikasurya.com
TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






| తెలంగాణ Telangana | శుక్రవారం Friday | 13-02-2026 13-02-2026 | సంపుటి: 01 Volume: 01 | సంచిక: 258 Issue: 258 | పేజీలు: 08 Pages: 08 | వెల: 05/- Cost: 05/ | ఎడిటర్: పోలోజు శ్రీనివాస చారి Editor: POLOJU SRINIVASA CHARY |
|---|---|---|---|---|---|---|---|




## రూ.646.46 కోట్ల ఆర్థిక సంఘం

# నిధులు విడుదల

- గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్లు.
- తాజా విడతతో మొత్తం రూ.387 కోట్లు విడుదల.
- పెండింగ్ నిధులు త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి.
- తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి.
- గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం


2



## రాజ్‌నాథ్ సింగ్‌కు ఆహ్వానం

- గాంధీ సరోవర్ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి ఆహ్వానం.
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు వివరాలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- ఈసామూసీ సంగమంలో ప్రపంచ స్థాయి కేంద్రం నిర్మాణం.
- శాంతి, ఐక్యతకు ప్రతీకగా గాంధీ సరోవర్.

2



### ఓటు వేయలేదని డబ్బులు, కుక్కర్లు తిరిగి అడిగిన అభ్యర్థి

అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఘటన. "ఇవ్వమని ఎవరడిగారు?" అంటూ నిలదీత.

2



### సింగరేణి చైర్మన్‌గా డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ బాధ్యతల స్వీకారం



- 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి.
- పలు కీలక శాఖల్లో విస్తృత అనుభవం.



## ఆత్మగౌరవ సభలో నివాళులు

- ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి.
- అమరవీరులకు రెండు నిమిషాల మౌనం.
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమం.
- పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ సాధనలో ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని తరతరాలకు అందించే లక్ష్యంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### నాసిరకం భోజనంపై విద్యార్థుల ఆందోళన

జూకల్ ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో నిరసన.

2



# నేడే 'పుర' తీర్పు

- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్!
- పట్టణ ఓటరు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!
- ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం.
- మధ్యాహ్నం లోపు పూర్తి స్థాయి ఫలితాలు వెలువడే అవకాశం.
- కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీగా పోలీసులు.
- శాంతిభద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలు.




2

## నాకు సంబంధం లేదు

మహాదేవప్ప మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందన

కాల్‌డేటా పరిశీలించుకోవచ్చని వ్యాఖ్య. బెదిరింపుల ఆరోపణలపై కలకలం.



## జగ్గారెడ్డిపై కేసు నమోదు

2

- పోలింగ్ కేంద్రంలో ఉద్రిక్తత.
- సీఐపై ఆరోపణలు.
- న్యాయస్థానంలో తేలుతుందని జగ్గారెడ్డి వ్యాఖ్య.





## తెలంగాణ గ్రామ పంచాయితీలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యాయి. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల కాగా, తాజాగా మరో విడతగా రూ.387 కోట్లు విడుదలయ్యాయి. దీంతో రెండు విడతల్లో కలిపి మొత్తం రూ.646.46 కోట్ల నిధులు గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమయ్యాయి. ఈ నిధులతో గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం లభించనుంది. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి అవసరాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.2,400 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.



గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలవారీగా నిధులు విడుదలవుతున్నాయి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

## రాజ్‌నాథ్ సింగ్‌కు ఆహ్వానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా ఈసామూసీ నదుల సంగమ స్థలిలో నిర్మించనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా సౌత్ బ్లాక్‌లోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో, పర్యావరణ హితంగా మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితాభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ సమీపంలో గాంధీ సరోవర్ నిర్మించనున్నట్లు తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిర అభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని ప్రతిబింబించేలా ఈ ప్రాజెక్టును రూపుదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇందులో శాంతి చిహ్నం, జాతీయ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి నెలాఖరులో నిర్వహించనున్న శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావాలని రక్షణ మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ఎంపీలు ఎం అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయలేదని డబ్బులు, కుక్కర్లు తిరిగి అడిగిన అభ్యర్థి

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఓ కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. తనకు ఓటు వేయలేదని ఆరోపిస్తూ ముందుగా పంచిన డబ్బులు, కుక్కర్లు తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరినట్లు సమాచారం. స్థానికుల వాదన ప్రకారం, ఓటు వేయలేదని కారణం చూపుతూ అభ్యర్థి అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డబ్బులు, కుక్కర్లు ఇవ్వమని ఎవరడిగారని, ఎందుకు ప్రజలను అవమానిస్తున్నారని స్థానికులు నిలదీశారు. ఈ ఘటనపై వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసి, అనంతరం అవమానకరంగా వ్యవహరించడం తగదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాల్సిన హక్కు అని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై స్థానిక అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేడే 'పుర' తీర్పు

**హైదరాబాద్,ఫిబ్రవరి 12, వార్త వేదిక సూర్య:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల గడియ రానే వచ్చింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో నేడు తేలనుంది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం లోపు పూర్తి స్థాయి ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

**- హోరాహోరీ పోరు..**

- ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం.. మెజారిటీ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవకాశం ఉండగా, రామగుండం, నల్గొండ వంటి చోట్ల గట్టి పోటీ కనిపిస్తోంది. మరోవైపు నిజామాబాద్, కరీంనగర్ వంటి నగరాల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉంది.

**- కీలక అంశాలు:**

ఓటింగ్ శాతం: రాష్ట్రవ్యాప్తంగా సుమారు 73.01% పోలింగ్ నమోదు కావడం విశేషం. ముఖ్యంగా మహిళా ఓటర్లు భారీగా తరలిరావడం ఏ పార్టీకి కలిసి వస్తుందనేది చర్చనీయాంశంగా మారింది.

- బ్యాలెట్ విధానం: ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరగడంతో ఫలితాల వెల్లడికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

**- ప్రభావం చూపే పట్టణాలు:** కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల కార్పొరేషన్లలో గెలుపు గుర్రాలు ఎవరనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**- ఎగ్జిట్ పోల్స్ ఏం చెబుతున్నాయి?**

ప్రముఖ సర్వే సంస్థల అంచనాల ప్రకారం.. కాంగ్రెస్ 65 నుండి 75 మున్సిపాలిటీలను గెలుచుకునే అవకాశం ఉందని, బీఆర్ఎస్ 30 స్థానాల వరకు పరిమితం కావచ్చని తెలుస్తోంది. ఎంఐఎం తన పాతబస్తీ కోటను భద్రపరుచుకునే దిశగా సాగుతోంది.

**-భద్రత కట్టుదిట్టం..**

కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గెలిచిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలపై ఆంక్షలు విధించారు. శాంతిభద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంది.

## సింగరేణి చైర్మన్‌గా డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ బాధ్యతల స్వీకారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా సేవలందించారు. రవాణా, భూమి రికార్డులు, సామాజిక సంక్షేమ రంగాల్లో విస్తృత అనుభవం కలిగి ఉన్నారు. రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు మరియు ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ వంటి కీలక బాధ్యతలు నిర్వహించారు. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన బాధ్యతల స్వీకారం సందర్భంగా తెలిపారు.

## నాసిరకం భోజనంపై విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో నాసిరకం భోజనం అందిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. భోజనం నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. విద్యార్థులు తమకు ఇచ్చిన అన్నం గిన్నెలను రోడ్డుపై పారేసి, గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసుల చర్చల అనంతరం విద్యార్థులు ధర్నాను విరమించినట్లు సమాచారం. భోజన నాణ్యతపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నాకు సంబంధం లేదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

మక్తల్ మున్సిపల్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప మృతిపై రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మహదేవప్ప మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ మహదేవప్పకు ఫోన్ చేయలేదని, కావాలంటే తన కాల్‌డేటాను పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు. పోస్ట్‌మార్టం నివేదికలో పూర్తి వివరాలు బయటపడతాయని మంత్రి తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో పోలింగ్‌కు కొద్ది గంటల ముందు బీజేపీ వార్డు అభ్యర్థి మహదేవప్ప (45) బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో రాజకీయ వర్గాల్లో ఉద్రిక్తత నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు మాత్రం మంత్రి వాకిటి శ్రీహరి బెదిరింపుల కారణంగానే మహదేవప్ప ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 'ప్రచారం నుంచి తప్పుకో, లేకపోతే అంతుచూస్తా' అని బెదిరించారని బంధువులు పేర్కొన్నారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ నాయకులు కూడా ప్రచారం నుంచి తప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. తాను గెలిచినా బతకనివ్వరని చెప్పిన కొన్ని గంటల్లోనే ఈ ఘటన చోటుచేసుకుందని మృతుడి భార్య సత్యమ్మ కన్నీటితో వివరించిన విషయం చర్చనీయాంశమైంది. ఘటనపై పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



## జగ్గారెడ్డిపై కేసు నమోదు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**



పురపాలక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సంబంధిత అధికారుల ఫిర్యాదు మేరకు సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహితలోని 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం జరిగిన పోలింగ్ సమయంలో సంగారెడ్డిలోని 34వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గల్లా పట్టి ఈడ్చుకెళ్లారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. సమాచారం అందుకున్న జగ్గారెడ్డి తన అనుచరులతో పోలింగ్ బూత్‌కు చేరుకుని పోలీసుల చర్యలను ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలింగ్‌ను ఆపేస్తామని హెచ్చరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు జగ్గారెడ్డితో పాటు కార్యకర్తలను అడ్డుకున్నారు. తనపై కేసు నమోదు చేయడంపై జగ్గారెడ్డి స్పందిస్తూ, దొంగ ఓట్లను అడ్డుకున్న తమ నేతపై సీఐ దాడి చేశారని ఆరోపించారు. తమ అభ్యర్థిని కొట్టినందుకే సీఐని తిట్టాల్సి వచ్చిందని తెలిపారు. సీఐ శివకుమార్ బీఆర్ఎస్ అభ్యర్థికి సహకరించారని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినా చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనలో తప్పు ఎవరిదో న్యాయస్థానంలో తేలుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కూడా జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ నేతలు పోలీసులపై ప్రవర్తించిన తీరు గురించి ముందుగా మాట్లాడాలని సూచించారు. నిన్నటి ఘటనను తాను అక్కడితో వదిలేశానని, అయితే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ఘటనతో సంగారెడ్డిలో రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది.

# రంగారెడ్డి

## రాజేంద్రనగర్ సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం

**ప్రభుత్వం మొండివైఖరి వీడాలి: జిల్లా అధ్యక్షులు గోపాల్**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య) :**

రాజేంద్రనగర్ మండలంలో ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. గురువారం భోజన విరామ సమయంలో సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఉపాధ్యాయ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపాల్, మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీత్యనాయక్, శ్రీనివాస్ రెడ్డి, సాధత్ అలీతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 12(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ (బిజెపి) మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తమ 25 ఏళ్ల జూబ్లీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం తిరుమల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క స్వామి వారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## బండ్లగూడ జాగీర్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయడంపై బీజేపీ ఆగ్రహం.

**- అస్తిత్వం కోల్పోతుందని కొండె మహేష్ యాదవ్ విమర్శ**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైదరాబాద్ నగరంలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ బండ్లగూడ జాగీర్ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండించారు. ఈ విలీనం నిర్ణయం వల్ల బండ్లగూడ జాగీర్ ప్రత్యేక అస్తిత్వం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.స్థానికంగా నివసిస్తున్న గ్రేటర్ కమ్యూనిటీ ఇండిపెండెంట్ ఇండ్ల యజమానులు సకాలంలో ఇంటి పన్ను, కరెంట్ బిల్లు, నీటి బిల్లులు చెల్లిస్తూ ప్రభుత్వానికి ఆదాయం అందిస్తున్నారని తెలిపారు. అయితే హోల్సిటీ ప్రాంతాల్లో అనేక మంది ఎలాంటి బిల్లులు చెల్లించకపోయినా వివిధ ప్రభుత్వ లబ్ధులు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ అసమాన పరిస్థితుల్లో బండ్లగూడ జాగీర్‌ను హైదరాబాద్‌లో కలపడం అన్యాయమని పేర్కొన్నారు. ఇక ఈ నిర్ణయం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని కొండె మహేష్ యాదవ్ విమర్శించారు. హైదరాబాద్ మేయర్ పీఠాన్ని ఎంఐఎంకి కట్టబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా, కేవలం రాజకీయ లాభాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం తగదని ఆయన అన్నారు.ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల తరఫున ఎమ్మెల్యే సీఎంతో చర్చించి, ఈ విలీనం నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని సూచించాలన్నారు. బండ్లగూడ జాగీర్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ప్రజల అస్తిత్వం, హక్కులు, అభివృద్ధి దృష్ట్యా పారదర్శక చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

# నీరివ్వరు కానీ బిల్లులు కట్టాలా?

**జలమండలి అధికారుల తీరుపై మణికొండ వాసుల ఆగ్రహం**
**'పురజనుల కార్యచరణ కమిటీ' ఆధ్వర్యంలో నిరసన**
**ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని డిమాండ్**



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**

గత ఐదేళ్లుగా నీటి సరఫరాను గాలికొదిలేసిన జలమండలి అధికారులు, ఇప్పుడు వినియోగ దారులపై భారీ బిల్లుల భారం మోపుతూ దౌర్జన్యానికి దిగుతున్నారని మణికొండ పురజనుల కార్యచరణ కమిటీ సభ్యులు తీవ్రంగా విమర్శించారు. గురువారం మణికొండలో నిర్వహించిన సమావేశంలో జలమండలి 18వ డివిజన్ అధికారుల మొండి వైఖరిని వారు ఎండగట్టారు. అక్రమ బిల్లులతో వేధింపులునీటి సరఫరా జరిగిన దాఖలాలు లేకపోయినా, లెక్కాపత్రం లేకుండా వేల రూపాయల బిల్లులు పంపిస్తున్నారని, వాటిపై అదనపు రుసుములు కట్టాలని ప్రజలను ఒత్తిడి చేయడం అన్యాయమని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోతే నీటి సరఫరా నిలిపివేస్తామంటూ అధికారులు బెదిరింపులకు దిగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే చెల్లింపులు జరిగాయి.గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ కౌన్సిల్ ఉన్న సమయంలోనే మురుగునీటి వ్యవస్థ, పైప్‌లైన్ల ఏర్పాటుతో పాటు సిబ్బంది జీతభత్యాలను కౌన్సిల్ ద్వారా చెల్లించామని సభ్యులు గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రజల నుండి అదే పనులకు వసూళ్లు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. క్షేత్రస్థాయి సమస్యలు తెలియని కొందరు కాలనీ సంఘాల సభ్యులు అధికారులతో కుమ్మక్కై, బిల్లులను వాయిదాల పద్ధతిలో కట్టడానికి అంగీకరించి ప్రజలకు ఏదో మేలు చేసినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.రాజ్యాంగబద్ధమైన హక్కును కాలరాయకండి త్రాగునీరు అందించడం అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని వ్యాపార వస్తువుగా మార్చవద్దని వారు డిమాండ్ చేశారు. గతంలో మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసినప్పుడు ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీతారాం ధూళిపాళ, బీరప్ప, సిద్దప్ప, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమ నళిని, మధు, రేఖ, బాలకృష్ణ మరియు మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి ( వార్త వేదిక సూర్య ) :**

గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీజన ఐ.ఏ.ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు.ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రాంతంలో అనేక సమస్యలు కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా నిలువనీడ లేకుండా పని చేస్తున్న డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాత మున్సిపల్ కౌన్సిల్ కార్యాల యంలోని గ్రౌండ్ ఫ్లోర్‌ను వారికి కేటాయించాలని కోరారు.అలాగే మణికొండలో నవజ్యోతి యువజన సంఘం ఎన్నో ఏళ్లుగా కాపాడుతూ వస్తున్న క్రికెట్ మైదానాన్ని ఇటీవల అభివృద్ధి చేసిన నేపథ్యంలో, ఆ మైదానం నిర్వహణ బాధ్యతలను అదే సంఘానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.ఆస్తి పన్ను విషయంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంటి అద్దె ఆధారంగా పన్ను వసూలు చేస్తున్నప్పటికీ, ఇక్కడ ఆస్తి విలువ ఆధారంగా అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అందరికీ సమాన న్యాయం జరిగేలా ఒకే విధమైన విధానం అమలు చేయాలని కోరారు.గత వేసవిలో నీటి సరఫరా విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా క్యాన్ నంబర్ లేని వారికి ట్యాంకర్ల ద్వారా నీరు అందడంలో సమస్యలు తలెత్తాయని తెలిపారు. క్యాన్ నంబర్‌తో సంబంధం లేకుండా అందరికీ సమానంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళతో పాటు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, రేఖ, జై రామ్, యాలాల కిరణ్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పాలిట శాపంగా 'లేబర్ కోడ్స్'

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ధ్వజం.**
**- రాజేంద్రనగర్ ఆరాంఘర్ చౌరస్తాలో ధర్నా.. రూ. 26 వేల కనీస వేతనం కోసం డిమాండ్.**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట యమపాశాలుగా మారాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి విమర్శించారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఆరాంఘర్ చౌరస్తాలో కార్మికుల సమస్యలపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టేందుకే లేబర్ కోడ్లను తెచ్చిందని జైపాల్ రెడ్డి ఆరోపించారు. 150 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న 1948 ఫ్యాక్టరీ చట్టాన్ని, 8 గంటల పనిదినాన్ని మోడీ ప్రభుత్వం అటకెక్కించాలని చూస్తోందని మండిపడ్డారు. "ఈ చట్టాలు పాలకులు వేసిన భిక్ష కాదు, కార్మికులు రక్తం ధారపోసి సాధించుకున్న హక్కులు" అని ఆయన గుర్తు చేశారు. దేశంలో సేవా రంగం ఎగుమతులు భారీగా పడిపోయాయని, తద్వారా ఐటీ రంగంలో కార్మికుల తొలగింపులు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల లాభాలు తగ్గకుండా ఉండటానికి కష్టజీవుల మీద దాడులు చేయడం దారుణమన్నారు. అలాగే, రద్దు చేసిన నల్ల చట్టాలను విత్తన చట్టం రూపంలో దొడ్డిదారిలో తెచ్చేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రధాన డిమాండ్లు: మున్సిపల్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ (పర్మినెంట్) చేయాలి. కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలి. నాడు రైతుల పాలిట నల్ల చట్టాలుగా మారిన విధానాలను, నేటి లేబర్ కోడ్లను రద్దు చేయాలి.నాడు రైతుల పాలిట నల్ల చట్టాలుగా మారిన విధానాలను, నేటి లేబర్ కోడ్లను రద్దు చేయాలి. కొద్దిమంది కోటీశ్వరుల కోసం అమృత భాండం చిలుకరిస్తున్న మోడీ, కోట్లాది మంది కష్టజీవుల నోట్లో విషం పోస్తున్నారని జైపాల్ రెడ్డి దుయ్యబట్టారు. "ఈ విషాన్ని మింగి చావడం కంటే, మన హక్కుల కోసం తిరగబడడమే ఏకైక మార్గం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.

## ఫీజుల పేరుతో హాల్ టికెట్లు నిలిపివేయడం అన్యాయం టిఎస్ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ హెచ్చరిక

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు**
**విద్య సేవగా ఉండాలి, వ్యాపారంగా కాదు**
**విద్యార్థుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటం చేస్తాం**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**

ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న ఈ కీలక సమయంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఫీజులు పూర్తిగా చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధించడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్న విషయం అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమాజం అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై నిన్ననే ప్రెస్ నోట్ విడుదల చేసి సంబంధిత కళాశాల యాజమాన్యాలకు హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయరాదని, హాల్ టికెట్లు నిలిపివేయకూడదని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే అని ఆయన గుర్తు చేశారు.పరీక్షల సమయం విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక దశ అని, ఇలాంటి సమయంలో కళాశాలలు ఫీజుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం వల్ల విద్యార్థుల చదువుపై ఏకాగ్రత దెబ్బతింటుందని, మానసిక ఆందోళనలు పెరుగుతాయని లక్ష్మీనివాస్ అన్నారు. తల్లిదండ్రులపై కూడా అనవసర ఆర్థిక భారం మోపడం సమంజసం కాదని పేర్కొన్నారు. విద్య అనేది సేవా ధోరణితో సాగాలి గానీ, వ్యాపార ధోరణితో విద్యార్థులను ఇబ్బంది పెట్టే విధానం సమాజం తీవ్రంగా ఖండించాల్సినదే అని తెలిపారు. అందువల్ల అన్ని ప్రైవేట్ కళాశాలలు వెంటనే విద్యాశాఖ మరియు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటిస్తూ విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో వేధింపులు ఆపి, ప్రశాంతమైన పరీక్షా వాతావరణం కల్పించాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.లేకపోతే విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరఫున పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి, సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తామని టిఎస్ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సైబరాబాద్ ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నార్సింగ్ సైకిల్ ట్రాక్ వద్ద నిర్వహించిన భారీ సైకిల్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణ, ఫిట్‌నెస్ ప్రాధాన్యం మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీకి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా సైకిల్ తొక్కుతూ పోలీసు సిబ్బంది, విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, సైబరాబాద్‌ను మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీసీపీ రితురాజ్, శేర్లింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ట్రాఫిక్ విభాగం మరియు నార్సింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “సైబరాబాద్ సురక్షితంగా, శాంతియుతంగా ఉండాలి” అనే ప్రధాన నినాదంతో ర్యాలీ మార్మోగింది. విద్యార్థులు స్ఫూర్తిదాయక గీతాలు ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ కార్యక్రమానికి ఉత్సాహాన్ని తెచ్చారు. ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై సందేశాలు ఇస్తూ సాగిన ఈ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని అధికారులు తెలిపారు.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన ప్రతినిధి బృందం చెరువుల పునరుద్ధరణపై కీలక హామీలు

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**

ప్రభుత్వ భూముల రక్షణ మరియు ప్రజా ఆస్తుల పరిరక్షణలో హైడ్రా చూపుతున్న పారదర్శకతపై స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రతినిధి బృందం కమిషనర్ రంగనాథ్ ని కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. 127, 128 డివిజన్లలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకోవడంలో హైడ్రా సాధించిన విజయాలను అభినందిస్తూ, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని ప్రతినిధి బృందం పేర్కొంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును మార్చి లేదా ఏప్రిల్‌లో ప్రారంభించి, ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో నీటి శుద్ధి కోసం ఎస్ టీ పి (సేవాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే కమిషనర్ గారు స్వయంగా చెరువును సందర్శించి పనులను సమీక్షించనున్నారు. ఈ చెరువు పునరుద్ధరణ అత్యవసరతను గుర్తించిన కమిషనర్, త్వరలోనే చర్యలు చేపడతామని సానుకూలంగా స్పందించారు. ఈ చెరువు పునరుద్ధరణ అత్యవసరతను గుర్తించిన కమిషనర్, త్వరలోనే చర్యలు చేపడతామని సానుకూలంగా స్పందించారు. చెరువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టిని ప్రతినిధి బృందం కొనియాడింది. అలాగే, ప్రాజెక్ట్ ఆమోదం కోసం నిరంతరం కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణికొండ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు జితేందర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ, తాజ్, మరియు మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






# పండుగలను సోదరభావంతో జరుపుకోవాలి: రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 12 ( వార్త వేదిక సూర్య ) :**

రాబోయే మహా శివరాత్రి మరియు రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని ప్రజలందరూ మత సామరస్యంతో, సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ సూచించారు. గురువారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తినా లేదా అపరిచిత వ్యక్తుల కదలికలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజేంద్ర నగర్ ఎస్.హెచ్.ఓ ముత్తు యాదవ్, పోలీస్ సిబ్బంది, స్థానిక మత పెద్దలు మరియు శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## - కలెక్టర్ హనుమంతరావు

**(యాదాద్రి భువనగిరి బ్యూరో )ఫిబ్రవరి 12 వార్త వేదిక సూర్య:**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ అనేది చాలా కీలకమైనదన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ననుసరించి ప్రాథమిక మరియు వివరనాత్మ కౌంటింగ్ నిర్వహించాలని , రూల్ 56 ప్రకారం మొదటగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని తెలిపారు. యాక్ట్ 212 ప్రకారం సిక్రేసి మెయింటెనెన్స్ యాక్టు చదివి మరియు కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి బ్యాలెట్ పేపర్ కౌంటింగ్ ఏజెంట్స్ కు చూపించి సక్రమంగా దానికి సంబంధించిన పీజియాన్ సీల్ ట్రే లో వేయాలని ముఖ్యంగా చాలా పారదర్శకంగా , బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. కౌంటింగ్ సిబ్బందికి తగు ముఖ్యమైన సూచనలు , సలహాలు జారీ చేశారు. కౌంటింగ్ లో ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రకారం సక్రమంగా కౌంటింగ్ చేసి ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అంగులతో స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నాము. చైర్మన్ మాస్కు మధుసూదన్ రెడ్డి.

**చౌటుప్పల్ ఫిబ్రవరి 12 వార్తా వేదిక సూర్య:**



చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో తంగడపల్లి లో ముస్కు మధుసూదన్ రెడ్డి స్పోర్ట్స్ కాలేజ్ లో గురువారం నూతనంగా సోలియల్ లక్ష్మి రెడ్డి మల్టీపర్పస్ బిల్డింగ్ కట్టడానికి శంకుస్థాపన కళాశాల చైర్మన్ డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తంగడపల్లిలో ఉన్న మూసుకు మధుసూదన్ రెడ్డి వ్యాయామ కళాశాలలో అన్ని సౌకర్యాలు గల ఒక బిల్డింగ్ కట్టడం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ స్టేడియంలో స్పోర్ట్స్ రావడానికి విద్యార్థులు వచ్చినప్పుడు వారికి నివాస ఉండటానికి ఇబ్బందిగా ఉండటం వలన కొత్తగా మల్టీపర్పస్ బిల్డింగ్ కట్టాలని ఆ బిల్డింగ్ తన మనమరాలు పేరుమీద కట్టడానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మూస్కో మధుసూదన్ రెడ్డి కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన బీచ్ వాలీబాల్ కోర్టును కూడా ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కళాశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి బీచ్ వాలీబాల్ గ్రౌండ్ ని తయారు చేసే ప్రారంభోత్సవం చేశారు. అలాగే బీచ్ వాలీబాల్ పోటీలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కాలేజీ కాంట్రాక్టర్ రాజేందర్ రెడ్డి మాజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ రాజు మరియు ఫ్యాకల్టీస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక,ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి .

## బొల్లు యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

**మోత్కూరు: ఫిబ్రవరి 12 (వార్తా వేదిక సూర్య.)**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం నాడు ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మోత్కూరు పట్టణం అంబేద్కర్ చౌరాస్తా వద్ద సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటున్నారని వాటి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు., రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొత్త విత్తనచట్టం, నూతన విద్యుత్ బిల్లు చట్టం సవరణ తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పనిహక్కును కాలరాస్తుందని, ఉపాధి కల్పనలో పాలక ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు..దేశంలో మహిళలపై రోజు రోజుకు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, మనువాద బ్రహ్మనీయ బావజాలంతో దళితులపై దాడులు, ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేయడానికి కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు, సమస్త రంగాలలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కార్మిక కర్షక, రైతు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాచకొండ రాములమ్మ, సీఐటీయూ మండల నాయకులు మెంట ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కే శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నర్సింహ్మా, స్థానిక నాయకులు ,కందుకూరి నర్సింహ్మా, గుండు లక్ష్మి, దప్పు లింగమ్మ, పందుల రాములు, నల్ల అండాలు, కూరేళ్ళ అనూష, అరవింద్, కూరేళ్ళ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

## - సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా.

**చౌటుప్పల్ ఫిబ్రవరి 12 వార్తా వేదిక సూర్య:**




నూతనంగా నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అని వాటిని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో కార్మిక వర్గం సిఐటియు ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పోరాటం ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని తీసుకొచ్చింది ఇది కార్మికుల ప్రమాణాలను ఉల్లయించడమేనని విమర్శించారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలను కేంద్రం బలహీనపరిచింది ఈ సమ్మె దేశాన్ని రక్షించడానికి కార్మికుల గౌరవాన్ని పునరుద్ధరించడానికి జరిగే పోరాటమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నందీశ్వర్, నాయకులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చీమ కంథ్ల శ్రీరాములు కల్వకుంట్ల శివకుమార్ జొన్నగంటి దేవయా కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు మంద్ర శీను మండల కార్యదర్శి గుడ్డేటి పాపయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోయ యాదయ్య నాయకులు ఎలవర్తి నరసింహా బందెల ఈశ్వర్ ఉబ్బు మారమ్మ ఆకుల ధర్మయ్య మేకల శ్రీశైలం చప్పి లక్ష్మారెడ్డి చెక్క ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ స్థానిక ఎమ్మార్వో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**వార్త వేదిక సూర్య, సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి 12:**

విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం కార్యకర్తలు గురువారం రోజున రాచకొండ ప్రాంతంలో దేవాలయాల సందర్శన చేసి రాచకొండ ఉత్సవాల పేరుతో హిందువులు పవిత్రంగా జరుపుకునే మహాశివరాత్రి సందర్భంగా ఉర్సు ఉత్సవాన్ని నిర్వహిస్తూ శివరాత్రి రోజున మాంసాహారాలు మద్యం వినియోగిస్తూ పండగను అపవిత్రం చేసే వారిని కట్టడి చేయవలసిందిగా స్థానిక ఎమ్మార్వో మరియు పోలీసు శాఖలకు విజ్ఞాపన పత్రము ఇవ్వడం జరిగింది. స్వయంభు శివలింగాన్ని తాత్కాలిక షెడ్డులో ఉంచి ఎన్నో సంవత్సరాలుగా డబ్బులు దండుకుంటున్న ప్రభుత్వం.మహాశివలింగానికి ఆలయాన్ని మాత్రం నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది కావున మహా శివలింగానికి వెంటనే దేవాలయ నిర్మాణం పూర్తి చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేయడం జరిగింది.రాచకొండ ఉత్సవాల పేరుతో మద్యం మాంసాహారాలను శివరాత్రి రోజు ప్రోత్సహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకారి దర్శి శ్రీ తోట భాను ప్రసాద్.జిల్లా సహకారదర్శి గరిషె శేఖర్, ఐత రాజు స్వామి,నారాయణపురం మండల అధ్యక్షులు రాసమల్లముత్యాలు, సత్సంగ్ ప్రముఖ్ చిలుకూరి సాయికుమార్,నెల్లికంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు జీవనోపాధి కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం కృషి.

## - సేర్ప్.ఎస్.పి.ఎం. ఉమాపతి, ఏపీడి జగ్గారెడ్డి.

**మోత్కూరు: ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య ):**



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాల విస్తరణ కోసం,కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తుందని సేర్ప్ ఎస్.ఎం. ఉమాపతి ఏ పి డి. జంగారెడ్డి అన్నారు. గురువారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు (ఎం) మండలాల ఏపీఎం , సీ.సీ. వి.ఓ ఏ సిఆర్పి, స్టార్ ఆఫ్ విలేజ్ ఎంటర్ ప్లే న్యూడ్ షిప్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార నిర్వహణ అభివృద్ధి కోసం సంఘం, సంఘ బంధంలో తీర్మానాలు చేయించి కావాల్సిన లోన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ, ఎస్.బి.ఐ. మేనేజర్ కిరణ్,కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏపీఎంలు కే.పీ.రాజు, పకీరయ్య,(కిరణ్) నర్సింహ్మా, వెంకటేశ్వర్లు, కళావతి, జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు రేణుక, పల్లవి, స్వాప్ అధ్యక్షులు శైలజ, అడ్డగూడూరు అధ్యక్షులు లక్ష్మి, నాలుగు మండలాల సీసీలు, వివో ఏలు,సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వారోత్సవాలు.

**మోత్కూరు ఫిబ్రవరి 12: ( వార్తా వేదిక సూర్య):**

మహిళలు ప్రతి ఒక్కరూ కేవైసీ అప్ డేట్ చేసుకొని ఆర్థికంగా ఎదగాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. గురువారం నాడు మండలంలోని పాటిమాట్లలో మహిళా సంఘాలకు సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు సంపాదించే ఆర్థిక వనరులలో వచ్చే ఆదాయం నుండి పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆ పొదుపు ఆర్.బి.ఐ. గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోదని సూచించారు. మహిళలు వచ్చే ఆదాయాన్ని వృధా ఖర్చులు చేయకుండా తన కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చు పెట్టుకొని మిగతా డబ్బును పొదుపు చేసుకోవాలన్నారు. ప్రధానంగా మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు ఆదాయ వడరులు పెంచుకునే విధంగా ఉండాలని కోరారు బ్యాంకు ఖాతా లేకుంటే వివరిస్తూ బ్యాంకులో ఖాతా తెరవటంతో కలిగే ప్రయోజనాలు రుణాల సాధారణ భద్రత పథకాలు ఖాదదారునికి లభిస్తాయని 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎం వెంకటేశ్వర్లు, అర్చన డిఆర్డిఏ జంగారెడ్డి, ఎస్.బి.ఐ. మేనేజర్ కిరణ్ కుమార్, మోత్కూరు అడ్డగూడూరు ఏపీఎంలు పక్కిరయ్య, కళావతి కౌన్సిలర్స్ యుగంధర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీబీనగర్ లో సమ్మె సక్సెస్ – పరిశ్రమలు బంద్

- ప్రదర్శన - రాస్తారోకో.
- 4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జీ స్కీం, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్టాలను వెంటనే రద్దు చేయాలి.
- సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్.

**యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 12 వార్తా వేదిక సూర్య:**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి స్కీం, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్టాలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు నాయకులు ఉదయం నుండి కొండమడుగు, బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమలను బంద్ చేయించి డాగ్ బంగ్లా నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు అటు నుండి పోచంపల్లి రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి చౌరస్తాలో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని యాజమాన్యాలకు, కార్పొరేట్ శక్తులకు యదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు వీలుగా లేబర్ కోడ్స్ రూపొందించారని మండిపడ్డారు. స్వాతంత్ర్యంకు పూర్వం నుండి మన పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను పార్లమెంటులో మెజారిటీ ఉందన్న పేరుతో రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ గా రూపొందించారని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రోజుకు 8 గంటల స్థానంలో 12 గంటలు పని చేయాలని, కార్మికులు సంఘటితమై సంఘాన్ని పెట్టుకునే హక్కును గాని, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును గాని లేకుండా చేస్తున్నదని అన్నారు.

నూటికి 90 శాతం మంది కార్మికులకు భవిష్యత్తులో ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కాబోవని అన్నారు. అందుకు రానున్న కాలంలో కార్మిక వర్గం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, విబి జి రామ్ జీ స్కీంను తెచ్చి గ్రామీణ పేదలైన ఉపాధి హామీ కూలీలకు పనులు లేకుండా చేయనున్నదని అన్నారు. విద్యుత్తును ప్రైవేటీకరణ చేయడం కోసం పార్లమెంట్ లో విద్యుత్ సవరణ బిల్లు ఆమోదం చేసిందని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే మన యాదాద్రి భువనగిరి జిల్లాలో పంపు సెట్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతాంగం ఇప్పటివరకు ఉచితంగా ఉన్న కరెంటు రానున్న కాలంలో బిల్లులు చెల్లించలేక రైతాంగం అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురిస్తాయని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న 200 యూనిట్ల లోపు వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులకు ఉచితం అనేది పోతుందని, కరెంటు చార్జీలు చెల్లించాల్సి వస్తుందని మొత్తంగా దేశ ప్రజల మీద పెనుబారంగా మారనున్నదని అన్నారు. దేశంలోనే మన హైదరాబాద్ విత్తన ఉత్పత్తి బండాగార కేంద్రంగా ఉన్నదని అన్నారు. ఇప్పుడు పార్లమెంటులో జాతీయ విత్తన చట్టం తీసుకొచ్చిందని అన్నారు. విత్తన ఉత్పత్తిలో దేశీయ, విదేశీ పెట్టుబడిదారులకు అవకాశం కల్పించిందని అన్నారు. లక్షల కోట్ల విలువచేసే జీవిత బీమా సంస్థలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100% పెట్టేందుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రానున్న కాలంలో పాలసీదారులకు తీరని నష్టం జరగనున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ ఉమర్, సిహెచ్ శ్రీనివాస్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బాలబోయిన జంగయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి భాస్కర్, మంద యాదగిరి, స్టెర్లింగ్ స్టోనెక్స్ నాయకులు పలుగుల మునీశ్వర్ రెడ్డి, బాలరాజు, అంజయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్కే షాహెద, శారద ధనలక్ష్మి, పద్మ, ఆశ యూనియన్ నాయకులు ఉడుత భవాని, గుర్రం బాలమణి, రాజ్యలక్ష్మి, సిహెచ్ అనిత, ఫీల్డ్ అసిస్టెంట్స్ నాయకులు బింగి నరసింహా, నాశపోయిన నరసింహ, లత, సునీత, మిషన్ భగీరథ నాయకులు జంగయ్య, కరుణాకర్, మధ్యాహ్న భోజనం నాయకులు వసంత, పద్మ లతో పాటు పాశం బాలయ్య, సిలివేరు రమేష్, మార్కండేయ, తాళ్ల అనూష, పావని, సరస్వతి, లావణ్య, సుజాత, రామారావు, లోక్డాస్ పవన్, బండారు భగత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల కోసం కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు

**- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రు గౌడ్.**

**మోత్కూరు ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య ):**



మోత్కూరు మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థులకు గత పది రోజులుగా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ ఓటేసిన ఓటరు మహాశయులకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంధ్రు గౌడ్ గురువారం నాడు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# శివాజీ విగ్రహం ఏర్పాటుకు మాకు అభ్యంతరం లేదు ప్లేస్ మార్చాలి

- చత్రపతి శివాజీ విగ్రహని అర్ధరాత్రి ఏర్పాట్లు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ సంఘం నాయకులు,గ్రామ ప్రజలు పెద్దలు

**మహేశ్వరం ఫిబ్రవరి 12 వార్త వేదిక సూర్య**




మహేశ్వరం మండల కేంద్రంలోని రాత్రికి రాత్రి 1:30:గంటల ప్రాంతంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం ఉన్న సర్కిల్ లో అర్ధరాత్రి శివాజీ విగ్రహం ఏర్పాటు చేసిన , బిజెపి నాయకులు శివాజీ విగ్రహాన్ని తీసుకువచ్చి చౌరస్తాలో ఉన్న. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలు పక్కన పెట్టడంతో దళిత వర్గాలు అందరూ హుటాహుటిన వచ్చేసి ఈ యొక్క విగ్రహ ఏర్పాటును అడ్డుకున్నారు, ఈ ఒక విగ్రహం ఏర్పాటు వెంట ఎవరి హస్తము ఉన్నదని తెలుపాలని దళిత వర్గాలు అందరూ ధర్నాకు దిగరు, దళితులంతా ఏకమై మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమంలో ఎవరెవరున్నారు,మాకు తెలియాలని పట్టుబట్టి కూర్చోవడం జరిగింది, అలాగే శివాజీ విగ్రహం పెట్టడం మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కాకపోతే బాబు జగ్జీవన్ రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలు ఉన్న వారి పక్కనే పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు, శివాజీ విగ్రహాన్ని పెట్టండి మహేశ్వరంలో కానీ జగ్జీవన్ రామ్ ప్రక్కన అంబేద్కర్ ప్రక్కన పెట్టకుండా మరి ఎక్కడైనా పెట్టండి వారికి మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థికంగా మేము కూడా సహాయం చేస్తామని ముందుండి విగ్రహం పెట్టడానికి కృషి చేస్తామని తెలిపారు. కానీ రాత్రికి రాత్రి ఎవరు పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ అలాగే పోలీసువారి పర్మిషన్ తీసుకొని పెట్టాలని తెలియజేశారు, ఇందులో భాగంగా శివాజీ విగ్రహం పెట్టిన నాయకుల దగ్గరికి పోలీస్ బృందం వెళ్లి మీరు చేసిన పని చాలా తప్పు అని వెంబడే ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తీసి వేరే దగ్గర పెట్టా లని తెలియజేశారు,ఈ విషయంలో మేము తగ్గేది లేదు అని బిజెపి నాయకులు తెలిపారు, మీరు ఇలా ప్రవర్తిస్తే మీపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, పోలీసులు నాయకులకు తెలియజేశారు, బిజెపి సీనియర్ నాయకులకు పోలీసులు సర్దు చెప్పడంతో చెప్పడం అక్కడినుండి విగ్రహం తీస్తాం కానీ మాకు తొందరలోనే న్యాయం జరిగేలా చూడండి శివరాత్రి బ్రహ్మోత్సవ లు ఉండడంవల్ల మేము ఎలాంటి ఘర్షణలు చేయొద్దని, మహేశ్వరం మండల కేంద్రంలోని ఈనెల 20వ తేదీన మా నాయకుల సమావేశంలో మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది ఆ తర్వాత మేము ఎక్కడ స్థలం చెప్తే గ్రామపంచాయతీ అలాగే పోలీస్ పర్మిషన్ తీసుకొని పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు, చౌరస్తా ఏర్పాటు చేసినటువంటి శివాజీ విగ్రహాన్ని తీసుకు వెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి శివతీర్థ స్పెషల్ న్యూ సాంగ్ విడుదల చేసిన కేటీఆర్

**మహేశ్వరం ఫిబ్రవరి 12 వార్త వేదిక సూర్య**



మహేశ్వరం మండలం మన సన్ పల్లి గ్రామానికి చెందిన ప్రొడ్యూసర్స్ బై మనసంపల్లి విలేజ్ యంగ్ స్టార్స్ బై త్రినేత్ర స్టూడియస్ కంధ్యానం శ్రీకాంత్ గౌడ్ శేరిగూడ కుమార్ యాదవ్ బద్రీనాథ్ గౌడ్ అలవాలా ఇన్నోవాటివ్ యంగ్ స్టార్స్ మేడ్ మహాశివరాత్రి న్యూ సాంగ్ ఫర్ శివతీర్థ స్పెషల్ 2026 మాజీ మంత్రి తారక రామారావు ( కేటీఆర్ ) చేతుల మీదుగా గ్రాండ్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. డైరెక్టర్ సురేష్ రాజ్ భోగంని, ప్రొడ్యూసర్. కందనం శ్రీకాంత్, షరి గుడా కుమార్ యాదవ్, బద్రీనాథ్ అల్వాల, మాజీ మంత్రులు, తదితరులు పాల్గొన్నారు,

# ఐఐటి హైదరాబాద్ ఏన్ జెన్ తపాలా కార్యాలయాన్ని సందర్శించిన ప్రొబేషనరీ అధికారుల బృందం

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 12 :

సంగారెడ్డి జిల్లా కంది సమీపంలోని ఐఐటి హైదరాబాద్ ప్రాంగణంలోని ఏంజన్ తపాలా కార్యాలయాన్ని ఇండియన్ పోస్టల్ సర్వీస్కు చెందిన తొమ్మిది మంది ప్రొఫెషనరీ అధికారుల ప్రతినిధి బృందం సందర్శించారు. వీరిలో ఏడుగురు భారతదేశం నుండి కాగా ఇద్దరు భూటాన్ రాయల్ గవర్నమెంట్ నుండి రావడం జరిగింది. ఏంజెల్ తపాలా కార్యాలయం ఆధునిక యుగానికి తగిన విధంగా సాంప్రదాయ తపాలా అనుభవాన్ని కొత్తగా నిర్వర్తించాలని వారసత్వాన్ని ఆధునిక సాంకేతికత సమన్వయం చేసేందుకు ఐఐటి హైదరాబాద్ డిజైన్ బృందాన్ని ప్రశంసించారు. వీటిలో వాస్తు శిల్ప సమన్వయం, కళాత్మక ప్రేరణ, సహకార ఆవిష్కరణ, అంశాలను నిశితంగా పరిశీలించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు ప్రతినిధుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ నాలుగు కోడ్ ను రద్దు చెయ్యాలి

**- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద బి. దత్తు నాయక్.**

**మహేశ్వరం ఫిబ్రవరి 12 వార్త వేదిక సూర్య:**

కార్మికుల గొంతుపై కత్తిలాంటి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు వరకు పోరాడాలి కార్మిక బ్రతుకులను మార్చే ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్, ఐ ఎన్ టి యు సి మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ లు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సార్వత్రిక సమ్మె లో భాగంగా మహేశ్వరశీ ,మండల కేంద్రం , మహేశ్వరం పారిశ్రామిక ప్రాంతం, మంకల్, ఫ్యాబ్ ఈ సిటీ, తుక్కుగూడ, హార్డ్వేర్ పార్క్, కేంద్రాలలో ర్యాలీ, బహిరంగ సభ, బైక్ ర్యాలీ, రెండు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా దత్తు నాయక్ శివ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల ను తెచ్చి బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వాల దయ దక్షిణాల తో 29 కార్మిక చట్టాలు రాలేదని కార్మిక వర్గం తెగించి పోరాడితే 29 కార్మిక చట్టాలు వచ్చాయని ఆ చట్టాలను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన మండిపడ్డారు. 2019 సంవత్సరం నుండి కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం యుద్ధం చేస్తున్నదని ఈ యుద్ధంలో కార్మిక వర్గం గెలవాలని నాలుగు లేబర్ కోడ్ లను వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరాడాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆయన తెలిపారు పర్యవేక్షణ చేయాల్సిన లేబర్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యల పైన ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సమ్మె భారతదేశానికి కార్మిక వర్గానికి ఉపయోగపడే సమ్మె అని ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులందరికీ విప్లవాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు, ఐ ఎన్ టి యు సి నాయకులు రాకేష్ నరసింహా నవీన్ గణేష్ ఏఐటియుసి నాయకులు,వైట్ క్లిప్ జనరల్ సెక్రెటరీ ఎన్ యాదగిరి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి .బ్రహ్మచారి, సాయి కల్పన వెంకటమ్మ సుందరయ్య శివ నరసింహ రవి అంజి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య

హైదరాబాద్
శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

**గట్టుప్పల.ఫిబ్రవరి.12.(వార్త వేదిక సూర్య):**

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సిఐటియు, ఐఎఫ్టియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని,వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారూ ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ఐఎఫ్ టి యు, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు గడ్డం నరసింహ, వల్లూరి మల్లేశం, కే. సత్యనారాయణ,రైతు కూలీ సంఘం నాయకులు బాలం యాదయ్య



వరికుప్పల వెంకన్న రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, చేనేత సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం, రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి. రబ్బాని,గీత కార్మిక సంఘం నాయకులు పెద్దగాని నరసింహ,టి. సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కక్కునూరి రాము గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఏర్పుల సైదులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు నీల జ్యోతి, ఇడెం లలిత, భవాని, రాణి, డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే సహించం నాంపల్లిలో అంగన్‌వాడీల భారీ ర్యాలీ

- **వేతనాలు పెంచాలి.. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి ఏఐటియుసి.**
- **తహసీల్దార్ గోగులోత్ దేవసింగ్ కు వినతి పత్రం.**

**నాంపల్లి, ఫిబ్రవరి 12:(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా గురువారం నాంపల్లి మండల కేంద్రం అంగన్‌వాడీల నిరసనతో హోరెత్తింది. ఏఐటియుసి (ూ×ుఖజ) అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ డిమాండ్ల సాధనకై గళమెత్తారు. స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్‌కు వినతిపత్రాన్ని





సమర్పించారు.

**లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం**

ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ, బిఆర్టియు నాయకులు బాసిపాక రామన్న మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల పాలిట శాపంగా మారాయని విమర్శించారు. ఈ కోడ్‌ల అమలు వల్ల దేశంలోని 45 కోట్ల మంది అసంఘటిత, సంఘటిత కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని, కేవలం కార్పొరేట్ శక్తుల లాభాల కోసమే కేంద్రం ఈ నిర్ణయాలు తీసుకుందని మండిపడ్డారు. బ్రిటీష్ కాలం నాటి ట్రేడ్ యూనియన్ చట్టం-1926 ద్వారా సంక్రమించిన హక్కులను కూడా కేంద్రం తుంగలో తొక్కుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం ₹26,000, ఆయాలకు ₹18,000 చెల్లించాలి.

**అంగన్‌వాడీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలి.**

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు హెల్త్ కార్డ్స్ సౌకర్యం కల్పించాలి.**

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా మార్చిన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు శాంత కుమారి, మండల కార్యదర్శి యాదమ్మ, బిఆర్టియు నాయకులు సభావట్ సర్దార్, కొత్తగోళ్ల కొండల్, నాగేంద్రబాబు, స్వరాజ్యం, స్వర్ణ, స్వప్న, కవిత తదితరులతో పాటు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ల కు దోచిపెడుతున్న మోడీ విధానాలను ప్రతిఘటిద్దాం.

- **పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం.**
- **సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.**

**నాంపల్లి ఫిబ్రవరి 12(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం లోదేశ ప్రజల రెక్కల కష్టంతో పోగుబడ్డ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పోగుపడ్డ ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెట్టడం కోసమే పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చారని విమర్శించారు. వందేళ్ళ క్రితం ఏ హక్కులు లేని నాడే సాధించుకున్న కార్మిక వర్గం ఉన్న హక్కుల్ని తీసేస్తే బిజెపి ప్రభుత్వానికి శంకర్ గిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో కార్మిక వర్గం మే కాదు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలందరి మీద వారి సంక్షేమం మీద తీవ్రమైన దాడి బిజెపి చేస్తుందని ఈ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఒక స్కీమ్ తెచ్చారని విమర్శించారు. రైతు విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టం 2025 లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను తెచ్చి రాష్ట్రాల అధికారాలను గుంజుకోవడంతోపాటు ఈ రంగాలను ప్రజలకు దూరం చేసి పెట్టుబడుదారుల లాభాల కోసమే మోడీ పోలన కొనసాగుతుందని అన్నారు. ఎల్ఐసి ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఈ విధానాలపై ప్రజలందరూ ఉద్యమించాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే మరిన్ని సుదీర్ఘకాల సమ్మెలు సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత భవానిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అబ్బన బోయిన వెంకటయ్య, రేవెల్లి శివ బుడిగ యాదగిరి కొమ్ము కొండలు నల్లగంటి కృష్ణయ్య బచ్చనబోయిన లక్ష్మయ్య, బుషిపాక వెంకటయ్య,, గంటేల రవి, కాదపాక మరియమ్మ దండిగా కొండలు రేవెల్లి బాలు సల్వాదు అయోధ్య యాదమ్మ అనిత అంజమ్మ అరుణ అందాలు మమత సైదమ్మ గిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 50,000 విరాళం అందజేసిన నీల రవి నాయక్

**నాంపల్లి ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో ఉన్న రామస్వామి గుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి చేయటానికి రాందాస్ తండ మాజీ సర్పంచ్ నీల రవి నాయక్ రూ. 50,000 పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య గౌడ్ కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి ముందు ముందు మరింత సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# దేవస్థానలకు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ విరమల్ల శ్రీషేలం

**గట్టుప్పల.ఫిబ్రవరి.12.వార్త వేదిక సూర్య:**

గట్టుప్పల శివాలయం ఉప్పలగట్టు దేవస్థాన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వీరమల్ల యాదయ్య ధర్మపత్ని యాదమ్మ కుమారుడు వీరమల్ల శ్రీశైలం తేరటుపల్లి మాజీ సర్పంచ్ ధర్మపత్ని రమాదేవి వారి కూతురు లాస్య,కుమారుడు నిషిత్ ఉప్పలగట్టు దేవస్థానకి 51,116 రూపాయలు శివాలయ దేవస్థానకి 51.116. అన్నప్రసాదనికి విరాళం గుడి కమిట్ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ నామని జగన్నాధం,చేరుపల్లి ఆంజనేయులు, బొల్లెపల్లి వెంకటేశం,కర్నాటి వెంకటేశం,భవాండ్ల శ్రీనివాస్,జెల్లా వెంకటేశం, బిమాగాని మల్లేశం, గంజి గణేష్, మాధగని ఆంజనేయులు,పగడాల రాజు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీ సిబ్బందికి అండగా పాలకవర్గం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది జోగు పారిజాత అత్త జోగు లక్ష్మమ్మ ఇటీవల మరణించడంతో, ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ తరపున 19,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్రముల రామలింగయ్య పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ, గ్రామంలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో సమానమని, కష్టకాలంలో వారిని ఆదుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు(ఎం),ఫిబ్రవరి 12 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ నాయకులు వారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఏం 9 న్యూస్ క్యాలండర్ ఆవిష్కరన

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**



ఆర్ ఏం 9 న్యూస్,బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి కర పత్రాలను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఫిబ్రవరి 12, ( వార్త వేదిక సూర్య):**

ఈనెల 19న జరిగే శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కర ప్రతాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బారీ శోభా యాత్ర, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, గాజుల ఆంజనేయులు, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,విరమోని అంజి గౌడ్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,పగిడిమర్రి నాగరాజు,పగిడిమర్రి సతీష్,పాల్గొన్నారు వడత్య బాలు,ముదిగొండ హరిదాస్,తదితరులు పాల్గొన్నారు

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం

- -బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామాలు అబివృద్ధి
- -రైతులకు 24గంటల కరెంట్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
- -బిఆర్ఎస్ పార్టీ హయాంలో మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు
- -పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్
- -వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- -ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా
- -బీఆర్ఎస్ చీఫ్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా
- -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



**దేవరకొండ ఫిబ్రవరి 12, ( వార్త వేదిక సూర్య ):**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాససభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం పీఏ పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు విష్ణు తోపాటు వార్డు సభ్యులు 200మంది, అంగడిపేట కు చెందిన 100మంది, అంగడిపేట తండాకు చెందిన 150మంది భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఆయన తెలిపారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు.మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు అని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ. 1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,రైనబోయిన శ్రీను, రాజేందర్ రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ,మద సుధాకర్ గౌడ్,తోటకురి పరమేశ్, దేపావాత్ నరేందర్,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి,ఎర్ర యాదగిరి,వంగాల కృష్ణా రెడ్డి,నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు రమావత్ దామోదర్,తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.
- - శాంతి భద్రతలకు విఘతాం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.
- - ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు.
- - ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవు.

**నల్లగొండ , ఫిబ్రవరి 12 (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండ జిల్లాలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించబడిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాలు మరియు స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. టీజీఎస్పీ, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్), సివిల్ పోలీస్ సిబ్బందిని నియమించి 24 గంటల నిఘా కొనసాగుతోందన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల వద్ద కఠిన తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. రేపు ఉదయం 8.00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో నల్లగొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ఆర్జాలబావి కౌంటింగ్ కేంద్రంలో, చిట్యాల, దేవరకొండ, చండూరు, నిడుమనూరు మున్సిపాలిటీల కౌంటింగ్ నల్లగొండ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో,మిర్యాలగూడ, హాలియా, నందికొండ మున్సిపాలిటీల కౌంటింగ్ మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరుగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల కౌంటింగ్ జిల్లా ఎస్పీ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక డీఎస్పీ అధికారి ఆధ్వర్యంలో 15 మంది సీఐలు, 40 మంది ఎస్ఐలు మరియు ఇతర సిబ్బందితో కలిపి సుమారు 600 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోదని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల భద్రతా దృష్ట్యా లోపలికి తీసుకువెళ్లే వస్తువులపై కఠిన పరిమితులు విధించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. కౌంటింగ్ హాల్‌లోకి ఇంక్ బాటిల్స్, పెన్నులు, మార్కర్లు, సెల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, పర్సులు మరియు ఇతర అనుమతి లేని సామాన్లు తీసుకురావడం పూర్తిగా నిషేధించబడింది. ఎన్నికల అధికారుల ద్వారా అనుమతి పొందిన గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది మరియు అభ్యర్థుల ఏజెంట్లు మాత్రమే నిర్దిష్ట నియమ నిబంధనల ప్రకారం లోపలికి అనుమతించబడతారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారుల వాహనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయడంతో పాటు అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా చేరడం, అనవసర రద్దీ సృష్టించడం, నినాదాలు చేయడం వంటి చర్యలను అనుమతించబోమని హెచ్చరించారు. అనుమతి లేని వ్యక్తులను కౌంటింగ్ కేంద్రాల పరిధిలోకి అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, భారీ ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించడం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో సంబంధితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

- - సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి.
- - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి.




**దేవరకొండ ఫిబ్రవరి 12, (వార్త వేదిక సూర్య ):**

కార్మిక హక్కులు హరించే నూతన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 10 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మహాధర్నాను సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ నాలుగు లేబర్ కోడలుగా మార్చడానికి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని ప్రయత్నిస్తుందని కార్మికుల నిరాయిదాలుగా చేసే విధంగా పెట్టుబడుదారులు పారస్రామికవేత్తలు కార్పొరేట్లకు బహుమానంగా ఇచ్చేందుకు సిద్ధమైందని కార్మికులు త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను మోడి ప్రభుత్వం రద్దు చేసిందని వాటి వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న 45 కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత ఈ ఎస్ ఐ పిఎఫ్ గ్రాడ్యుటి ఇతర ప్రయోజనాలు ఏవి కల్పించకపోగా 45 కోట్ల మంది కార్మికులు కుటుంబాలు చితికిపోయేలా కార్పోరేట్ల లాభాలు సుఖమం చేసే విధానం కేంద్రం చేస్తుందని బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్లు ఏర్పాటు హక్కు పొందారు నూతన లేబర్ కోడులతో కార్మికుల సంఘాలు పెట్టుకునే హక్కు సంఘటితమయ్యేకు హక్కు మీద ఉక్కు పాదం మోపారని ఫైర్ అండ్ హెయిర్ పద్ధతి తీసుకొచ్చి ఉద్యోగులను ఎప్పుడైనా తీసుకొని ఎప్పుడైనా తొలగించవచ్చని అమెరికాలో ఉన్న చట్టాలు తీసుకొచ్చారని కార్మికులు పరిశ్రమలలో 300 మంది ఉంటేనే సంఘాలు పెట్టుకునే చట్టం తీసుకువచ్చారని కనీస వేతనాలు చట్టాలు కనీస వేతనాలు అమలు చేయడం లేదని వారికి ఉద్యోగ భరిత పని భద్రత కల్పించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమకొండ వెంకటరెడ్డి పట్టణ కార్యదర్శి సోమలా నాయక్ ఆర్టీసీ మోహినుద్దీన్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోని మల్లయ్య తాపీ సంఘం అధ్యక్షులు ముదిగొండ లక్ష్మయ్య హరి రాంబాబు కృష్ణయ్య శాంతాబాయి శోభారాణి రామావత్ బాలు సోమ్లా నాను నాయక్ శంకర్ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవులు సీనియారిటీకి కాదు..
# వెనుకబడిన నియోజకవర్గాలకే ప్రాధాన్యత ఇవ్వాలి

- - జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నేతల ఆంజనేయులు యాదవ్ డిమాండ్

**నాంపల్లి ఫిబ్రవరి 12(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకుల సీనియారిటీ పేరుతో కాకుండా, వెనుకబడిన నియోజకవర్గాల అభివృద్ధి ప్రాతిపదికన మంత్రి పదవుల కేటాయింపు జరగాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నేతల ఆంజనేయులు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకే నాయకుడికి పదే పదే మంత్రి పదవులు ఇవ్వడం వల్ల కొన్ని ప్రాంతాలే అభివృద్ధి చెందుతూ, వెనుకబడిన ప్రాంతాలు మరింత నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవారు తమ సొంత నియోజకవర్గాలైన సిద్దిపేట, సిరిసిల్ల, సూర్యాపేటలను మాత్రమే అభివృద్ధి చేసుకున్నారని, దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో అసంతృప్తి పెరిగి ఆ పార్టీ ఓటమికి దారితీసిందని గుర్తు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ, గతంలో మంత్రులుగా చేసిన వారికే మళ్లీ పదవులు కట్టబెట్టడం సరికాదని విమర్శించారు. మునుగోడు, దేవరకొండ వంటి అత్యంత వెనుకబడిన నియోజకవర్గాలు పాలకుల కంటికి ఆనడం లేదా అని ప్రశ్నించారు. సాగు నీరు, తాగునీరు మరి యు మున్సిపాలిటీ ఆదాయం ఉన్న ప్రాంతాలకే నిధులు మళ్లించడం వల్ల నిజమైన వెనుకబడిన ప్రాంతాలు అన్యాయానికి గురవుతున్నాయి. మంత్రి పదవుల కేటాయింపులో రొటేషన్ పద్ధతి (ప్రతి 2.5 ఏళ్లకు) అమలు చేయాలి. తద్వారా అన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం లభిస్తుంది. సీనియర్లకు పార్టీ పదవులు లేదా ముఖ్యమంత్రి పదవి ఇచ్చుకున్నా మాకు అభ్యంతరం లేదు, కానీ మంత్రి పదవుల ద్వారా నిధుల పంపిణీలో సమానత్వం ఉండాలి. సీనియర్ మంత్రులు నిజంగానే రాష్ట్రాన్ని సమానంగా అభివృద్ధి చేశామని నమ్మితే, వచ్చే ఎన్నికల్లో వెనుకబడిన నియోజకవర్గాల నుండి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ , ఫిబ్రవరి 12 (వార్తా వేదిక సూర్య )**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పరిశీలకులు జి.రమేష్‌తో కలిసి ఆర్జాలబావిలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తామని తెలిపారు. నిబంధనల ప్రకారం చెల్లిన, చెల్లని ఓట్లపై స్పష్టత ఉండాలని, రీ-కౌంటింగ్‌కు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, సిబ్బంది అంతా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.



# చిన్నారి కన్ను పోయేల చితక్కొట్టిన అంగన్వాడీ టీచర్

**వార్త వేదిక సూర్య రాజన్న సిరిసిల్ల:**

అల్లరి చేస్తున్నాడని బాలుడి కన్ను పోయేలా అంగన్వాడీ టీచర్ కొట్టింది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో తమ కుమారుడు విద్యాన్ను అంగన్వాడీ కేంద్రంలో వదిలేసి తమ పనులు చేసుకునేందుకు కొంపెల్లి లక్ష్మీ, విజయ్ కుమార్ దంపతులు వెళ్లారు. తరువాత అంగన్వాడీ టీచర్ రాణి, తమ కుమారుడికి జ్వరం వచ్చిందని, ఇంటికి తీసుకెళ్లాలని బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చూసేసరికి, బాలుడి కంటికి, చేతులకు తీవ్ర గాయాలు ఉండడం గమనించి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు అంగన్వాడీ టీచర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రాజా సాబ్ బ్యూటీ రిద్ధి కుమార్ అదరగొట్టిందిగా..!




తెలుగు సినీ ప్రేక్షకులకు "లవర్" సినిమాతో పరిచయమైన రిద్ధి కుమార్, తన తొలి చిత్రంతోనే అందంఅభినయాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రాజ్ తరుణ్ సరసన కథానాయికగా నటించిన ఈ ముద్దుగుమ్మ, ఆ మూవీలో తన సహజమైన నటనతో ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే యువ ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత కొంతకాలం గ్యాప్ తీసుకున్న రిద్ధి, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన "రాధేశ్యామ్" చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. సినిమాలో అర్చరీ ప్లేయర్‌గా తళుక్కున మెరిసిన ఆమె పాత్ర చిన్నదైనా, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. పెద్ద ప్రాజెక్ట్‌లో భాగమవడం ఆమె కెరీర్‌కు మంచి మైలురాయిగా నిలిచింది. ఇటీవల విడుదలైన "రాజా సాబ్" చిత్రంలో కూడా రిద్ధి కనిపించింది. ఈ సినిమాలో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ మెప్పించింది. అయితే సినిమాకు మిక్స్డ్ టాక్ రావడంతో ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. సినిమా భారీ హిట్ అయ్యి ఉంటే రిద్ధి కుమార్‌కు తెలుగులో మరిన్ని పెద్ద అవకాశాలు దక్కేవని సినీ వర్గాలు భావిస్తున్నాయి.కేవలం తెలుగు మాత్రమే కాకుండా హిందీ, మరాఠీ, మలయాళ భాషల్లోనూ వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటిస్తూ తన ప్రతిభను చాటుకుంటోంది రిద్ధి. కంటెంట్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ, నెమ్మదిగా కానీ స్థిరంగా తన కెరీర్‌ను నిర్మించుకుంటోంది. ఇక సోషల్ మీడియాలో రిద్ధి చాలా యాక్టివ్. తరచూ ఫోటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ట్రెండీ అవుట్‌ఫిట్స్, స్టైలిష్ లుక్స్‌తో మెరిసిపోతూ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇస్తోంది.సినిమా ఫలితాలు ఎలా ఉన్నా, తన టాలెంట్‌పై నమ్మకం ఉంచుకుని ముందుకు సాగుతున్న రిద్ధి కుమార్ భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలతో ప్రేక్షకులను మెప్పించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## విజయ్ రష్మిక పెళ్లి వీడియో డీల్?

### - ఓటీటీలకు 'నో' చెప్పిన రౌడీ హీరో!

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీ జంటగా అభిమానుల్లో గుర్తింపు పొందిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలో వీరి వివాహానికి సంబంధించిన వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఆ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. గతంలో కొన్ని స్టార్ జంటల వివాహ వీడియోల విషయంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు, విడుదల ఆలస్యాలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ముఖ్యమైన వేడుకను వ్యాపారంగా మార్చడం ఇష్టం లేకపోవడంతోనే ఈ ఆఫర్‌ను అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ వివాహాన్ని అత్యంత ప్రైవేట్‌గా, కుటుంబ సభ్యులు మరియు ఆత్మీయుల మధ్య జరుపుకోవాలనే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. తాజా ప్రచారం ప్రకారం, ఫిబ్రవరి 26, 2026న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం జరగవచ్చని సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించిన కొన్ని వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఈ విషయాలపై విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏదేమైనా, ఈ వార్తలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, అధికారిక ప్రకటన కోసం సినీ వర్గాలు, అభిమానులు ఎదురుచూస్తున్నారు.



## నాని వెంకీ అట్లూరి కాంబోలో క్రేజీ మూవీ.

### సితార బ్యానర్‌లో మరో ప్రాజెక్ట్

స్టార్ హీరో నాని వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్న నాని, ఆ తర్వాత దర్శకుడు సుజీత్‌తో మరో ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఇదిలా ఉండగా, మరో క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేయబోతున్నట్లు సమాచారం. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు పొందిన వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుందని తెలుస్తోంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార



ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ గెలిచిన సినిమా తర్వాత నాని సితార కాంబినేషన్‌లో మరో సినిమా రావడం అభిమానుల్లో అంచనాలను పెంచుతోంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. అనంతరం సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా రూపొందుతున్న 'విశ్వనాథన్ అండ్ సన్స్' (సూర్య 46) చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇరు ప్రాజెక్టులు పూర్తయ్యాక, 2026 ద్వితీయార్థంలో నాని వెంకీ అట్లూరి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి ఆసక్తి నెలకొంది.

## 70వ సౌత్ ఫిలింఫేర్ అవార్డ్స్ నామినేషన్లు తెలుగు

# సినిమాల జోరు

చిత్ర పరిశ్రమలో నటీనటుల ప్రతిభను గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మకంగా అందించే ఫిలింఫేర్ అవార్డ్స్‌కు సినీ ప్రియుల్లో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కోసం ప్రేక్షకులు, సినీ తారలు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన 70వ సౌత్ ఫిలింఫేర్ అవార్డ్స్ నామినేషన్ల జాబితాను నిర్వాహకులు తాజాగా విడుదల చేశారు. ఈ జాబితాలో తెలుగు సినిమాలు గణనీయమైన స్థానం సంపాదించడం టాలీవుడ్‌కు మరోసారి గౌరవాన్ని తీసుకువచ్చింది.

దక్షిణాది చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మక వేడుకలలో ఒకటిగా భావించే ఫిలింఫేర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఈ నెల ఫిబ్రవరి 21న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల చిత్రాలు వివిధ విభాగాల్లో పోటీపడుతున్నాయి. ముఖ్యంగా 2024లో విడుదలైన చిత్రాలను పరిశీలించి ఈ ఏడాది నామినేషన్లను ప్రకటించారు. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, సంగీతం, ఛాయాగ్రహణం వంటి పలు విభాగాల్లో నామినేషన్లు ఉండగా, తెలుగు సినిమాలకు విశేష ప్రాధాన్యం దక్కడం ప్రత్యేకంగా నిలిచింది.

ఉత్తమ చిత్రం నామినేషన్లు:
35 చిన్న కథ కాదు, కమిటీ కుర్రోళ్లు, హనుమాన్, కల్కి 2898 ఏడీ, లక్కీ భాస్కర్, పుష్ప : ది రూల్.

ఉత్తమ దర్శకుడు నామినేషన్లు:
నాగ్ అశ్విన్ (కల్కి 2898 ఏడీ), నంద కిశోర్ (35 చిన్న కథ కాదు), ప్రశాంత్ వర్మ (హనుమాన్), సుకుమార్ (పుష్ప : ది రూల్), వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), యదు వంశీ (కమిటీ కుర్రోళ్లు).



ఉత్తమ నటుడు నామినేషన్లు:
అల్లు అర్జున్ (పుష్ప : ది రూల్), దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), ఎన్టీఆర్ (దేవర), నాని (సరిపోదా శనివారం), సిద్ధూ జొన్నలగడ్డ (టిల్లు స్క్వేర్), తేజ సజ్జ (హనుమాన్).

ఉత్తమ నటి నామినేషన్లు:
అనుపమ పరమేశ్వరన్ (టిల్లు స్క్వేర్), ఆషికా రంగనాథ్ (నా సామిరంగ), మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్), నివేదా థామస్ (35 చిన్న కథ కాదు), ప్రియాంక మోహన్ (సరిపోదా శనివారం), రష్మిక (పుష్ప : ది రూల్).

ఉత్తమ సహాయ నటుడు నామినేషన్లు:
అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఏడీ), ధనంజయ్ (జీబ్రా), ఫహద్ ఫాజిల్ (పుష్ప : ది రూల్), సత్య (మత్తు వదలరా 2), ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), వినయ్ రాయ్ (హనుమాన్).

ఉత్తమ సహాయ నటి నామినేషన్లు:
అంజలి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి), ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా 2), రషి సింగ్ నందు (ప్రసన్నవదనం), శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజీ బ్యాండు), శ్రద్ధా శ్రీనాథ్ (మెకానిక్ రాకీ), వరలక్ష్మి శరత్‌కుమార్ (హనుమాన్).

ఈసారి నామినేషన్లలో తెలుగు చిత్రాల ఆధిపత్యం కనిపించడం టాలీవుడ్ ప్రస్థానానికి మరో మైలురాయిగా సినీ వర్గాలు భావిస్తున్నాయి. అవార్డుల ఫలితాలపై ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY,** and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.NO 1-32 Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252, Published at H.NO 1-32, Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252., **EDITOR : POLOJU SRINIVASA CHARY. RNI NO : TGTEL/25/A0305,** Cell : 9985389183., **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**